# యంగిస్థాన్‌కు ఉత్తమ టీవీ ఫీచర్ అవార్డు ప్రదానం



అవార్డులు అందుకున్న వారితో సినారె, చంద్రకుమార్

చిక్కడపల్లి, డిసెంబర్10(ఆన్‌లైన్): ఏబీఎన్ ఆంధ్రజ్యోతి న్యూస్ చానల్ ప్రతివారం నిర్వహిస్తున్న యంగిస్థాన్ కార్యక్రమానికి ఉత్తమ టీవీ ఫీచర్ అవార్డును ప్రదానం చేశారు. అరుణోదయ ఆర్ట్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో శనివారంరాత్రి త్యాగరాయగానసభలో వేడుకగా జరిగిన ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. చంద్రకుమార్ ఉత్తమ ఫీచర్ అవార్డును ఏబీఎన్ ప్రతినిధి, న్యూస్ ప్రజెంటర్ శ్వేతకు అందజేశారు. ఆంధ్రజ్యోతి మేనేజింగ్ డైరెక్టర్ వేమూరి రాధాకృష్ణ ప్రతివారం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న విద్యాసంస్థలలో యంగిస్థాన్ కార్యక్రమం నిర్వహిస్తూ విద్యార్థులు, యువత అవినీతిపై పోరాడేలా చేస్తున్న విషయం తెలిసిందే. అదేవిధంగా యువతలో సామాజికస్పృహను కలిగిస్తున్న కార్యక్రమంగా అనేక మందితో ప్రశంసలందుకున్న యంగిస్థాన్ కార్యక్రమానికి ఉత్తమ ఫీచర్ అవార్డు రావడంపట్ల సభలో పాల్గొన్న ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జ్ఞానపీఠ అవార్డు గ్రహీత సి. నారాయణరెడ్డి మాట్లాడుతూ సేవాగుణంతో పనిచేసేవారు ఉత్తమోత్తములని కొనియాడారు. జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ సమాజంలో త్యాగనిరతి, సేవాగుణం పెరిగేవిధంగా కళాకారులు కృషి చేయాలన్నారు. ఇదే కార్యక్రమంలో తిరుమల చీఫ్ విజిలెన్స్ సెక్యూరిటీ ఆఫీసర్, అనంత రక్తదాన మహోద్యమ వ్యవస్థాపకుడు ఎం.కె. సింగ్‌కు స్ఫూర్తిప్రదాత, సంగీత దర్శకుడు చక్రికి సేవారత్న, రుద్రాక్ష స్పెషలిస్ట్ డాక్టర్ జి. పాండురంగారావుకు రుద్రాక్ష జ్ఞాననిధి, అనంత కళావాహిని వ్యవస్థాపక అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లుకు కళాబంధు, రత్నం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు కొమ్మూరు రత్నం కు సేవారత్న, ప్రముఖ జ్యోతిష్యురాలు డాక్టర్ పద్మజారాణికి జ్యోతిర్వాస్తు విజ్ఞానదీపిక బిరుదును, తొలి గజల్ కవయిత్రి డాక్టర్ ఎంబీడీ శ్యామలకు గజల్ గంగోత్రి, ఉదయ్ విద్యా సంస్థల కరస్పాండెంట్ నలాని రాజేశ్వరికి విద్యారత్న, పీపుల్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు నందిగామ శ్రీలక్ష్మికి ప్రజాబంధు బిరుదులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో 2010 టీవీ అవార్డులను సైతం బహూకరించారు. దూబగుంట రామకృష్ణ రాసిన లోకోక్తి పుస్తకాన్ని ఆవిష్కరించారు. సీనియర్ జర్నలిస్ట్ బిక్కి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ బి. జనార్దనరెడ్డి, దూరదర్శన్ కార్యక్రమ నిర్వహణాధికారి ఓలేటి పార్వతీశం, జీఆర్‌పీ ట్రస్ట్ గంగవరం పద్మావతిదేవి, మెట్రో చానల్ ఎండీ జయప్రసాద్, గాయత్రి పరివార్ ప్రచారక్ జిల్లా వెంకటనారాయణ, ఐవోసీ చీఫ్ ఏరియా మేనేజర్ కె. శైలేంద్ర, కార్యక్రమ నిర్వాహకుడు ముక్కపాటి సూర్యచంద్ర పాల్గొన్నారు.

## సైన్స్‌కు, ఆర్ట్‌కు ఉన్న సంబంధాన్ని కళ్లకు కట్టి

# 'ద ఐ ఆఫ్ ఫెయిత్



చిత్రాలను పరిశీలిస్తున్న అక్కినేని నాగేశ్వరరా

ఆర్ట్‌కు, సైన్స్‌కూ సంబంధం ఉందా..!? రెండూ భిన్న ధ్రువాలే కావొచ్చు కానీ... రెండింటికీ కచ్చితంగా సంబంధం ఉంటుంది.. అని అంటున్నారు సుప్రసిద్ధ చిత్రకారుడు రమేష్ గొర్జాల, నేత్ర వైద్యుడు డాక్టర్ గంగాధర్. అనటమే కాదు...ఈ ఆర్ట్‌కు, సైన్స్‌కూ ఉన్న బంధాన్ని అందంగా 'ద ఐ ఆఫ్ ఫెయిత్' అంటూ 30 చిత్రాల ద్వారా చెప్పే ప్రయత్నం చేశారు. నేత్ర వైద్యునిగా తన పేషెంట్ల రెటీనాను చూసే డాక్టర్ గంగాధర్... కంటిలోని రోగాన్నే కాదు... వారి మనసు అంతరాల్లో దాగిన భావాలను కూడా తెలుసుకునే ప్రయత్నం చేశారు. రోగం బారిన పడిన కంటిలో కూడా కళాత్మకను చూసిన డాక్టర్ భావాలకు తనదైన శైలిలో కళాత్మక జోడించి ఆర్ట్, సైన్స్‌ల జుగల్‌బందీ ఎంత అందంగా ఉంటుందో తన చిత్రాల్లో చవిచూపించారు రమేష్. డాక్టర్ గంగాధర్, రమేష్ గొర్జాల కలిసి చేసిన కళావిన్యాసాలతోనే మ్యూజ్ ఆర్ట్ గ్యాలరీలో ఓ చిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేశారు. శనివారం సాయంత్రం ఈ ప్రదర్శనను అక్కినేని నాగేశ్వరరావు లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 'ప్రతి దేశానికీ ఓ ఆస్తి అంటూ ఉంటుంది. మన దేశంలో పెయింటింగ్స్‌ను ఆస్తిగా పరిగణించటం ఇంకా ప్రారంభం కాలేదు కానీ... విదేశాల్లో మాత్రం ఇవి ఆస్తుల కిందే లెక్క. ఈ చిత్రాలు ఓ కొత్త ప్రక్రియకు శ్రీకారం చుట్టాయి. క్రియేటివ్ బ్రెయిన్‌తో తన కెమెరాలో కంటిని తీయటం... మరొకరు ఆ చిత్రానికి తన కలర్స్, చిత్రాలను జోడించి అద్భుతంగా చిత్రి

బాపు-రమణలను

యి. వారిలా వీ

పేరు తెచ్చుకోవాలి.

కూడా వీరి చిత్రాలను

అని అన్నారు. ఈ కా

శహస్తి ఎమ్మెల్యే గ

చిత్రకారులు రమేష్

గంగాధర్, జగదీష్

న్నారు.

-సిటీలై


